# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 06 డిసెంబరు , 2024 | పేజీలు :07


## బైక్‌పై రైలుకు ఎదురెల్లి ఆత్మహత్యాయత్నం

### కాపాడిన రైల్వే పోలీసులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** పట్టాలపై బైక్ నడుపుతూ రైలుకు ఎదురెల్లి ఓ వ్యక్తి ఆత్మహత్యయత్నం చేశాడు. ఈ ఘటన బోధన్ నియోజకవర్గంలోని నవీపేట్ మండలం దర్యాపూర్ రైల్వే గేటు వద్ద గురువారం ఉదయం చోటు చేసుకుంది. ఓ వ్యక్తి పట్టాలపై బైక్ నడుపుతూ షిరిడి సాయినగర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఎదురెళ్లటాన్ని గమనించి గేటు మెన్ రైల్వే పోలీసులకు సమాచారమందించారు. వెంటనే స్పందించిన పోలీసులు రైలును నిలిపివేయించి సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా తన పేరు జగదీష్ అని, ఆర్థిక ఇబ్బందులు కుటుంబ కలహాల కారణంగా వివాహేతర సంబంధాల కారణంగా జీవితంపై విరక్తి చెంది తాగిన మైకంలో ఆత్మహత్యయత్నం చేసినట్లు రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు.

# ఉచిత బస్సు పథకంతో మహిళలు లబ్ధి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** మహాలక్ష్మి ఉచిత బస్సు పథకంతో మహిళలు ఎంతగానో లబ్ధి పొందుతున్నారని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.గురువారం పట్టణంలోని టీజీఎస్ ఆర్టీసి బస్టాండ్ లో మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం అమలుపరచి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా నిర్వహించిన సమావేశం ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఉచిత బస్సు పథకం ద్వారా మహిళలు అన్ని రంగాలలో భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు.ఇప్పటివరకు డిపో పరిధిలో 11.54 కోట్ల మంది ప్రయాణికులు ఈ పథకాన్ని ఉపయోగించుకున్నట్లు తెలిపారు.దీని ద్వారా డిపోకు 63 కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది అన్నా.ఉచిత బస్సు పథకం ను ఉపయోగించుకుంటూ మహిళలు దూరప్రాంతాలక వెళ్లి విద్య,వైద్యం వంటి మెరగైన సేవలను పొందగలుగుతున్నారు.అన్ని తెలిపారు.ఇటువంటి పథకాల ద్వారా మహిళ సాధికరిత సాధించవచ్చు అన్నారు.మహిళలు మరింత మెరుగ్గా ఈ పథకాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.మహిళలు ఎక్కువ సంఖ్యలో ప్రయాణాలు చేసే మార్గాల్లో రద్దీకి తగ్గట్లు బస్సుల సంఖ్యను పెంచాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.మహిళలతో కలెక్టర్ ముచ్చటించి ఉచిత బస్సు పథకం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.మహిళలందరూ ప్రభుత్వం అమలుపరుస్తున్న ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకోవాలన్నారు.ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నిరంతరం మెరుగైన పారిశుద్ధ్యన్ని పాటించాలని,మరుగుదోడ్లు,బస్టాండ్ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిజిఎస్ ఆర్టిసి అదిలాబాద్ డిప్యూటీ రీజినల మేనేజర్(ఆపరేషన్స్) ప్రణీత్ కుమార్,నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి,తహసిల్దార్ రాజు,ఆర్టీసీ అధికారులు,ప్రయాణికులు,ఇతర అధికారులు,సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి పట్టివేత.. ఒకరిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/ వాంకిడి :** పభుత్వ నిషేధిత మత్తు పదార్థాల రవాణా, వినియోగం చట్టరీత్యా నేరం అని, చట్ట వ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని టాస్క్ ఫోర్స్ సిఐ రాణా ప్రతాప్ అన్నారు. గురువారం వాంకిడి మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ నిషేధిత గంజాయిని గుర్తించి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాంకిడి మండలం సవాతి గ్రామంలో గంజాయిని విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా గ్రామానికి చెందిన షిండే శంరావు ఇంట్లో ప్రభుత్వ నిషేధిత డ్రై గంజాయి 1600 గ్రాములు పట్టుబడిందని, దీని విలువ సుమారు రూ. 40వేలు ఉంటుందని వెల్లడించారు. నిందితుడు మహారాష్ట్ర నుండి గంజాయిని తెచ్చి వాంకిడి, ఆసిఫాబాద్, కరీంనగర్ లోని పరిసర గ్రామాల ప్రజలకు విక్రయిస్తున్నట్లు తెలిసిందని, పట్టుబడిన గంజాయిని, నింధితున్ని వాంకిడి పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు సిఐ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ వెంకటేష్, పిసిలు మధు, రమేష్, దేవేందర్, సంజీవ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణ అవగాహన కార్యక్రమం...

### ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రావులపల్లి వెంకటేశ్వరరావు



**ప్రజా పక్షం / మెట్ పల్లి :** జాతీయ సేవా పథకం, యాంటీ డ్రగ్స్ కమిటి విభాగం ఆధ్వర్యంలో పట్టణంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రావులపల్లి వెంకటేశ్వరరావు, గురువారం మాదకద్రవ్యాల వినియోగ నివారణపై టీఎస్ ఎన్. బి.ఏ. వారు రూపోందించిన అవగాహన పోస్టర్లను కళాశాలలో ఆవిష్కరించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుందని, ఇందులో ముఖ్యంగా విద్యార్థులు, యువత బలి అవుతున్నారు, విద్యార్థులకు డ్రగ్స్ వివిధ మార్గాల నుండి పరఫరా చేస్తున్న మార్గాలు, వాటిని గుర్తించి సంబంధిత అధికారులకు విద్యార్థులు డ్రగ్స్ గురించి ఏదైనా సమాచారం ఇవ్వాలనుకుంటే టోల్ ఫ్రీ నెం. 1908 కు కాల్ చెయ్యాలి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి గోవిందుల వెంకటేష్, సీనియర్ అధ్యాపకులు సిహెచ్ శ్రీనివాస్, జగపతి, నర్సయ్య, రాజేశ్వరరావు, ప్రతిభ, శ్రీనివాస్, మంజుల, సుదర్శన్ , వెంకటేష్, స్వర్ణలత, జాకీర్, అమీనా, ఫాతిమా, జమున, జ్ఞానేశ్వర్, భార్గవి, నాగేశ్వర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

## శ్రీ విఠల రుక్మిణి ఆలయ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే కు ఆహ్వానం..



**ప్రజాపక్షం/తలమడుగు :** తలమడుగు మండలంలోని కుచులపూర్ గ్రామంలో ఈ నెల 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు జరిగే శ్రీ వితల రుక్మిణి ఆలయం ప్రథమ వార్షికోత్సవానికి హాజరు కావాలని గురువారం కుచులపూర్ గ్రామస్తులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో నాయకులుముదుపు కేదారేశ్వర్ రెడ్డి,తోట శ్రీనావాస్,మాదూరి మల్లేష్ తదితరులు ఉన్నారు.

# ఇల్లు, పొలం పోగొట్టుకున్న నాకు ఉద్యోగం కల్పించాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** శ్రీరాంసాగర్‌లో ఇల్లు, పొలం ముంపుకు గురై పోగొట్టుకున్న తనకు ఉద్యోగం కల్పించాలని బీసీ డెడికేటెడ్ కమీషన్ సభ్యులను గజ్జల సురేందర్ కోరారు. గురువారం జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో బీసీ డెడికేటెడ్ కమీషన్ చైర్మన్ భూసాని వెంకటేశ్వర్ రావు రిటైర్డ్ ఐఎస్ సెక్రటరీ బి.సైదులుకు కలిసి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. శ్రీరాంసాగర్‌లో ఇల్లు, ఎకరం వ్యవసాయ భూమి నష్టపయిన తనకు ఉద్యోగం కల్పించి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఎన్నిసార్లు వినతిపత్రం అందజేసిన జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. 2017 లో పది మంది విద్యార్హతలు బట్టి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి నన్ను విస్మరించాలన్నారు. ఉద్యోగాల కావలని తిరిగితే 20 రోజుల క్రితం గతనెలలో బోధన్ నియోజకవర్గంలోని కోటగిరి మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అటెండర్‌గా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇచ్చారని, నేను గత నాలుగు నెలలుగా అద్దెకు తీసుకుని నిజామాబాద్‌లో నివాసముంటూ ఉద్యోగానికి వెళ్లటం ఇబ్బందిగా మారుతుందని ప్రభుత్వ అధికారులకు మొరపెట్టుకున్న వినటం లేదన్నారు. శ్రీరాంసాగర్‌లో భూమి నష్టపోయిన వారికి ఇచ్చినట్లుగా నాకు కూడా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. లేని పక్షంలో నా కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఉన్నందున నా మనోవేదనను అర్థం చేసుకోవాలని కోరారు.

## ప్రజలను భయబ్రాంతులకు గురిచేయవద్దు



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** జిల్లాలో పులుల సంచారం నేపథ్యంలో స్పష్టమైన సమాచారాన్ని మాత్రమే ప్రజలకు తెలియజేసేందుకు కృషి చేయాలని జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ తెలిపారు. తప్పుడు పుకార్లు, వార్తలు ప్రజలకు వ్యాప్తి చేయడం జరుగుతున్నట్లు గమనించడం జరుగుతుందన్నారు. తప్పుడు ప్రచారంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, ఇలా భయాందోళన సృష్టించడం సరికాదన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చిన సమాచారాన్ని ప్రచురించే ముందు అటవీ శాఖ అధికారులతో ధ్రువీకరణ చేసుకోవాలని కోరారు. తప్పుడు వార్తలు ప్రచారం చేయడం కాకుండా సామాజిక మాధ్యమాల్లో సర్కులేట్ చేసే వారిపై శాఖ పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## దామాషా ప్రకారం వర్గీకరించాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** మాదిగ జాగృతి సంఘం ఆయా రాష్ట్రాలలో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించుకోవచ్చునని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం రాష్ట్రంలో కూడా 15 శాతం ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరించాలని మాజీ జాగృతి సంఘం మాదిగ జాగృతి సంఘం వారు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కన్వీనర్ తెడ్డు నాగేశ్వర్‌రావు మాట్లాడారు. ఈ ధర్మబద్ధమైన పోరాటంలో మాదిగలకు రావల్సిన 10 శాతం రిజర్వేషన్లు జనాభా ప్రకారం కేటాయించాలని మిగతా 30 శాతం ఉన్న జనాభాకు నాలుగు శాతం, ఉపకులాలకు ఒక శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన వర్గీకరణ ఏకసభ్య కమీషన్ చైర్మన్‌కు లేఖను విడుదల చేశారు. అదేవిధంగా మాదిగ జాతి సంఘం జిల్లా కమిటీ సభ్యులు రాజు మాట్లాడుతూ ఈ పోరాటంలో మాల సోదరులు ఈ ధర్మ సంబంధమైన రిజర్వేషన్లకు మద్దతు తెలుపాలని కోరారు. రిజర్వేషన్లు దామాషా ప్రకారం వర్గీకరించినట్లయితే భారత రాజ్యాంగ మూల సూత్రమైన సామాజిక న్యాయాన్ని అమలు చేసినట్లవుతుందన్నారు. అదేవిధంగా జిల్లా కమిటీ సభ్యులు సంతోష్ మాట్లాడుతూ రిజర్వేషన్ ఫలాలు అందక మాదిగ జాతి ఎదుర్కొంటున్న సమస్యలకు జనాభా దామాష ప్రకారం రిజర్వేషన్లు కేటాయించినట్లయితే న్యాయం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మరో సభ్యుడు పెద్దల రమేష్ మాట్లాడుతూ 60 లక్షలపై నాలుగు శాతం రిజర్వేషన్, 5 లక్షలున్న మిగతా దళిత ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఇది న్యాయబద్ధమైన విన్నపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ప్రతిఇధులు సంతోష్, బాగేంద్ర రమేష్, సాయినాథ్, రాజు, వినోద్, సురేష్, గంగాధర్, రవికిరణ్ పాల్గొన్నారు.

## గెలిచిన సంవత్సరంలోనే మహిళలకు పావలా వడ్డీ



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** గెలిచిన ఒక సంవత్సరంలోనే మహిళలకు పావలా వడ్డీ ఖాతాల్లోకి వేయటం జరిగిందని డీసీసీ డెలిగేట్ కుంట రమేష్ అన్నారు. గురువారం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా రైతు మహిళ సంబరాల్లో భీమ్‌గల్ మండలం మెండోరా గ్రామంలో సిఎం చిత్రపటానికి పాలాబిషేకం చేసి రమేష్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఒక సంవత్సరంలోనే మహిళలకు పావలా వడ్డీ వారి ఖాతాలో వేయటం, రెండు లక్షల బీమా సదుపాయం ప్రతి మహిళా సంఘాల సభ్యులకు కల్పించడం, మహిళా శక్తి పథకంలో భాగంగా ప్రతి మహిళకు వ్యక్తిగతంగా ఐదు లక్షల రుణ సదుపాయం కల్పించడం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా మహిళలకు ఆర్థిక స్వాలంబన కల్పించడం, వరి కొనుగోలు కేంద్రాల్లో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేసి ఆర్థికంగా మహిళా సంఘాలను బలోపేతం చేయడం రాబోయే రోజుల్లో ప్రతి నియోజకవర్గానికి 314 కోట్లు ఇచ్చేలా లక్ష్యాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ధేశించుకుందన్నారు.కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, అనంత రావు, రాజు, లక్ష్మణ్, శ్రీను, శేఖర్, రాజేశ్వర్‌గౌడ్, లింబాద్రి, రాజేందర్, సత్యనారాయణ, చిన్నయ్య, నర్సయ్య, భూమన్న, గంగసాయిలు, చిన్నారెడ్డి, భూమేష్ మహిళ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** ప్రపంచ మృత్తిక నేల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఎఇఒ సృజన రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేల కలుషితం కాకుండా భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన, స్థిరమైన సజీవ వనరుగా నేలను అందించడం మన బాధ్యత అని, విపరీతమైన రసాయన ఎరువులు, పురుగుల మందులు, ఇతర రసాయన ఉత్పాదకాల వాడకంతో నేల స్వభావమే మారిపోతుందని, నీటి విలువ సామర్థ్యం, పోషకాల లభ్యత నేల స్వభావం బట్టి ఉంటుందని అన్నారు. మన నేలల్లో సేంద్రీయ కార్బనం తక్కువగా ఉందని దీనిని సరిచేయడానికి పచ్చిరొట్ట (జీలుగ, జనుము, పిల్లి పెసర) వంటి ఎరువులు వాడాలని అన్నారు. మన నేలల్లో సూక్ష్మ పోషకాల లోపాలు కూడా ఉన్నాయని, వేసవి కాలంలో భూమిని వాలుకు అడ్డంగా దున్నుకోవడం వలన భూమి కోతకు గురికాకుండా, సారవంతమైన కర్బనా పదర్థాలు, కొట్టుకు పోకుండా ఉంచుతుందని, నత్రజని వాడకాన్ని సగానికి తగ్గించవచ్చని, దీని వలన ఖర్చు తగ్గడమేగాక నేలను పరిక్షించవచ్చని, ఒక ఇంచు నేల ఏర్పడడానికి వందల సంవత్సరాలు పడుతుందన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి నేలను అందించాల్సిన బాధ్యత మనందరి పైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ విడిసి నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/ఇచ్చోడ :** ఇచ్చోడ పట్టణ గ్రామాభివృద్ధి కమిటీ (వీడీసీ) నూతన కార్యవర్గంను గురువారం స్థానిక షార్ఫ్ గార్డెన్‌లో ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పెరుమాండ్ల నారాయణ, ప్రధాన కార్యదర్శి రేణికుంట సురేశ్, గౌరవ అధ్యక్షులు అన్నెల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు గుమ్మడి భీంరెడ్డి, కొడస జలైజాకు, గొలుసుల లక్ష్మణ్, అబ్దుల్ సాబీర్, కోశాధికారులుగా ఉత్తంవార్ రాజేందర్, కోటోజు వేణుగోపాల్, ఉప కార్యదర్శులుగా ధారవత్ నరేందర్, చింతల స్వామి, ఐదా రాజేశ్వర్, ఈర్నల పెంటన్న ఎన్నికయ్యారు. వీరితో పాటు ఇరవై ఎనిమిది కులాలకు చెందినటువంటి సంఘాల నుంచి ఇద్దరి చొప్పున ప్రధాన సలహాదారులు, కార్యవర్గం సభ్యులుగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడారు. అందరి సహకా రంతో ఇచ్చోడ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా కృషి చేస్తామని, పట్టణంలో నెలకొన్న సమస్యలు వీడీసీ దృష్టికి తీసుకురా వాలనీ ఆయన పేర్కొన్నారు.

## మెగాజాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

ఎస్సై చిర్ర సతీష్

**ప్రజాపక్షం /గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా కేంద్రంలో గల పోలీస్ శాఖ ప్రధాన కార్యాలయంలో డిసెంబర్ 11న నిర్వహించే మెగా జాబ్ మేళాను మండల పరిసర గ్రామాల నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని గొల్లపల్లి ఎస్సై సతీష్ సూచించారు. ఈ జాబ్ మేళా ద్వారా ఐటీ, నాన్ ఐటి, బ్యాంకింగ్, ఫార్మసీ తదితర కంపెనీల్లో సుమారు 2000 పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు,50 కు పైగా ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీలు పాల్గొంటున్నాయి. ప్రముఖ కంపెనీల ప్రతినిధులు నిరుద్యోగుల నుండి ఇంటర్వ్యూలను నిర్వహించి, అభ్యర్థుల ఎంపిక అనంతరం నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అర్హులైన అభ్యర్థులు క్యూ ఆర్ (QR) కోడ్ ద్వారా నమోదు చేసుకోవాలని, లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై సతీష్ తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా గౌతమ్ రాజ్ ఎన్నిక



**ప్రజాపక్షం/ గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అబ్బాపూర్ గ్రామానికి చెందిన పురం శెట్టి గౌతమ్ రాజ్ ఎన్నిక య్యారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గొల్లపల్లి మండల అధ్యక్షుడిగా పోటీ చేసి అత్యధికంగా ఓట్లు సాధించి గెలుపొందాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసిన యూత్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి ఎన్నికకు సహకరించిన ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమాన్ని ఎడిఈ శ్రీ సింధు శర్మ, ఏఈ ప్రవీణ్ నిర్వహించారు. రైతులు పొలాల వద్ద స్టార్టర్, ఫ్యూజులు, స్టార్టర్ బాక్సులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలన్నారు. మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు. విద్యుత్ సమస్యలకై టోల్‌ఫ్రీ నెంబర్ 1912కి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జయలక్ష్మ రెడ్డి, ప్రసాద్ గౌడ్, మాజీ ఎంపిటిసిలు లావణ్య గంగాధర్ రాథోడ్, ఇబ్రహీం, నాయకులు బెర మహేష్, విద్యుత్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామం నుండి గురువారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర పాలన వైఫల్యాలను జగిత్యాల నియోజకవర్గ ప్రజలకు తెలియజేసే విధంగా నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రం మీదుగా నిర్వహించిన బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రెంటం జగదీష్, దీటి వెంకటేష్, బొక్కల రమేష్, వంగపల్లి పవన్, బొడ్డుపల్లి శేఖర్, ముద్దం శ్రీనివాస్, తోట సంతోష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగ్రోస్ అధికారులతో సమీక్ష సమావేశం

**ప్రజాపక్షం/బాన్సువాడ:** హైదరాబాద్ చింతల్‌లోని రిజనల్ కార్యాలయంలో గురువారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగ్రో ఇండస్ట్రీస్ ద్వారా రైతులకు ఉపయోగకరమైన విధానాలను రూపొందించడంతోపాటు రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ఆగ్రో ఇండస్ట్రీస్ ద్వారా అధికారులు సిద్దంగా ఉండాలని, ఆగ్రో ఇండస్ట్రీస్‌ను లాభాల బాటలో ఉండేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఆగ్రో ఇండస్ట్రీస్ సంబంధించిన అద్దె బకాయిలు ప్రతినెల క్రమం తప్పకుండా చెల్లించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు కార్పొరేషన్ ఛైర్మన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆగ్రోస్ ఎండి రాములు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ధర్పల్లి మండలంలోని 20002001 లో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. మొదటగా మరణించిన తోటి స్నేహితులకు మౌనం పాటించి వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం అందరూ ఒకచోట చేరి అప్పటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆటపాటలతో సంతోషంగా గడిపామని సంతోష్, గంగాధర్ తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రసాద్

**ప్రజాపక్షం/ముధోల్ :**కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నామినేటెడ్ పోస్టులలో ముధోల్ మండలంలోని చించాల గ్రామానికి చెందిన దుద్దు ప్రసాద్ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నియోజక వర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ గురువారం నియామక పత్రాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ..



**ప్రజాపక్షం/తలమడుగు:**తలమడుగు మండలం బరంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు జావీద్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో గురువారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట బిఆర్ఎస్ నా యకులు ముడుపు కేదారేశ్వర్ రెడ్డి, మా దూరి మల్లేష్,మాదూరి రమాకాంత్ ,భీంపూర్‌మండలఉపాధ్యక్షుడులస్మన్న ఉన్నా రు

## ప్రజాపాలనపై కళాజాత...

**ప్రజాపక్షం/నేరడిగొండ :**రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో,ఎమ్మార్వో ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా గురువారం నేరడిగొండ,రోల్ మామడ,కిష్టాపూర్,లలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల బృందం చే 6 గ్యారెంటీల అమలు తీవపై ప్రజలలో పాటల రూపంలో కళాజాత నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాకారులు ఆత్రం గోవింద్,రాథోడ్ శంకర్,గెడం అషిస్,కుమ్ర నగేష్,ఆర్.ఐ నాగోరావు ,పంచాయతీ సెకటరీ నర్సారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దారుకు సన్మానం



**ప్రజాపక్షం/అంతర్గాం:**పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో నూతన తహసీల్దారు తూము రవీందర్‌ను అఖిల భారత అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, మండల అధ్యక్షుడు ఇండిబెల్లి రవీందర్‌కుమార్ గురువారం శాలువాతో సన్మానించారు. అంతర్గాంలో మూతపడిన వీవింగు, స్పిన్నింగు మిల్లుల కార్మికులకు రావాల్సిన బకాయి వేతనాలు ఇప్పించాలని, నివాస స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం అంతర్గాం మండల కేంద్రంలో నిర్వహించే అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనాలని తహసీల్దారు రవీందర్‌తోపాటు ఎంపిడిఒఅలీం ను కోరినట్లు రవీందర్‌కుమార్ తెలిపారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి చలో కలెక్టరేట్

### ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్



**ప్రజాపక్షం/ మంచిర్యాల :**తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించి ఫీజు బకాయిల విడుదల చేయాలనే డిమాండ్‌తో శుక్రవారం మంచిర్యాల కలక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చిన్నట్లు నవ తరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ తెలిపారు. ఈ సంధర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గురువారం రోజు ఏర్పాటు చేసిన సమావేశంలో రామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలు విడుదల చెయ్యకుండా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని అన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఫీజు బకాయిల గురించి చర్చ జరిపి శ్వేత పత్రం విడుదల చేయడంతో పాటు పూర్తి స్థాయిలో ఫీజు బకాయిలు విడుదల చేయాలనే డిమాండ్ తో మంచిర్యాల కలెక్టరేట్ ముట్టడి చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆమోఘ్, విష్ణు, తిరుపతి, మహేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు నాణ్యమైన భూమిని అందించాలి



**ప్రజాపక్షం/మందమర్రి:**రైతులు భవిష్యత్ తరాలకు నాణ్యమైన నేలను అందించాలంటే, భూసార పరిరక్షణ విధానాలను అవలంభించాలని వ్యవసాయ అధికారి బానోత్ ప్రసాద్ అన్నారు. గురువారం మందమర్రి మండలం సండ్రోంపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి జి. కల్పన హాజరై మందమర్రి మండల పరిధిలోని రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యత, నేలలో సేంద్రియ కార్బన్ శాతం పెంపొందించుట, భూ పరిరక్షణలో రైతుల చర్యలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానాన్ని ప్రత్యక్ష ప్రదర్శన విధానం ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చెన్నూరు ఎడిఎ బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు భవిష్యత్ తరాలకు నాణ్యమైన నేలను అందించాలంటే భూసార పరిరక్షణ విధానాలు అవలంభించాలని, భూమిని అడ్డం, నిలువుగా దున్నాలని, వరిలో దమ్ము చేయుటకు కేజ్ వీల్స్‌కు బదులుగా రోటావేటర్ వాడాలని, పశువుల పేడ నేలకు అందించాలని, సేంద్రియ వ్యవసాయ విధానాలు పాటించాలని, భూసార పరీక్ష ఆధారిత ఎరువులను వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్మయి, విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, కనక రాజు, మండల రైతులు పాల్గొన్నారు.

## నేల చెడును సమర్థవంతంగా అరికట్టాలి



**ప్రజాపక్షం/ హాజీపూర్ :**నేల చెడును సమర్థవంతంగా అరికట్టాలని, గాలి, నీరును కాపాడుకోవాలని హాజీపూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ గౌరవ అధ్యక్షులు గోనె శ్యామ్ సుందర్ రావు అన్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండల కేంద్రంలో గురువారం ప్రపంచ నేల దినోత్సవాన్ని హాజీపూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ నేల చెడును అరికట్టి గాలి, నీరును కాపాడుకుంటేనే భవిష్యత్ మనుగడ ఉంటుందన్నారు. పరిమితికి మించిన ఎరువుల వినియోగంతో నేలలు దెబ్బతినే అవకాశం ఉంటుందని, నేల చెడును అరికట్టకపోతే భవిష్యత్ తరాలకు పెను ప్రమాదం తలెత్తే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల సాగు సరళిని సేంద్రియ ఎరువుల వినియోగం, సేంద్రీయ పద్ధతిలోనే చేపట్టాలని, నేల పోషక విలువలు తెలుసుకోవడం ద్వారా ఏ పంట వేస్తే లాభాలు వస్తాయో ఆ పంటలు వేయాలన్నారు. అధిక దిగుబడులు వచ్చే పంటలను పండించాలని, భూసారం తగ్గినప్పుడు పంట దిగుబడి రాదని, పంట పండించడానికి నేలకు సరిపడ పోషకాలను అందిస్తే నేల, వాతావరణంలో ఏర్పడే దుష్పరిణామాలను అరికట్టడమేకాక భవిష్యత్తు తరాలకు అనుకూలమైన పంటలను పండించడానికి వీలు కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ డైరెక్టర్లు బొడ్డు శంకర్, రైతులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు చేయించుకోవాలి

- భూసారంపైనే పంట దిగుబడులు
- మండల వ్యవసాయాధికారి అనూష



**ప్రజాపక్షం/ముత్తారం :** భూసారంపైనే పంట దిగుబడులు ఆధారపడి ఉంటాయని మండల వ్యవసాయాధికారి అనూష అన్నారు. ప్రపంచ మృత్తి క (నేల) దినోత్సవం సందర్భంగా మండలంలోని ముత్తారం, మైదంబండ, ఖమ్మంపల్లి రైతు వేదికల్లో రైతులకు నేల ఆరోగ్యం, మట్టి నమూనా సేకరణ పరీక్ష విధానం, సాయిల్ హెల్త్ కార్డు, దాని లాభాలు, ఎరువుల యాజమాన్యల పద్ధతుల గురించి వివరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి అనూష మాట్లాడుతూ నేల ఆరోగ్యంగా ఉండే విధం గా సహజ పద్దతులను పాటించాలని సూచించారు. రైతులు తప్పని సరిగా మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఆయా భూముల్లో వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తూ రైతులు వంటలు వేసుకోవాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించి,మంచి లాభాలు పొందుతారని అన్నారు. వంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం తగ్గుతుందని, రైతులు ఎవరూ కూడా అవశేషాలను కాల్చడం లాంటివి చేయవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అనూష,వ్యవసాయ విస్తరణ అధికారులు మనీషా, హారిక, శ్రీలేఖ, రైతులు పాల్గొన్నారు.

## ఈ నెల 6న బహిరంగ విచారణ

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి బి.వినోద్ కుమార్

**ప్రజాపక్షం/ మంచిర్యాల :**తెలంగాణ వెనుకబడిన తరగతుల డెడికేషన్ కమీషన్ వారు వెనుకబడిన తరగతుల కులములు, కుల సంఘాల ప్రతినిధుల నుండి స్థానిక సంస్థల వారిగా కల్పించవలసిన రిజర్వేషన్ల విషయంలో ఆసక్తి గల అభ్యర్థుల నుండి సమర్పణలు, అభ్యర్థనలు, ఆక్షేపణలు స్వీకరించేందుకు ఈ నెల 6వ తేదీ ఉదయం 10.30 గంల నుండి మధ్యాహ్నం 2 గంల వరకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బహిరంగ విచారణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి బి. వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బిసి కులస్తులు, బిసి కుల సంఘాల నాయకులు ఈ బహిరంగ విచారణకు హాజరై తమ సమర్పణలు, అభ్యర్థనలు,సలహాలను సమర్పించాలని తెలిపారు.

## ప్రమాదపు గుంత పూడ్చివేత

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామ పంచాయతీ పరిధిలోని బిసి కాలనీ కమాన్ కల్వర్టు వద్ద భారీ గుంత ఉండడంతో గత కొద్దిరోజుల క్రితమే డిసిఎం వ్యాన్ లో వరి ధాన్యం తరలిస్తుండగా గుంతలో టైర్లు పడి పెను ప్రమాదం తప్పిన సంగతి తెలిసిందే. అయితే ఈ ప్రమాదపు గుంత వల్ల ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి సంధ్య బుధవారం గ్రామపంచాయతీ సిబ్బందిచే ప్రమాదపు గుంతలు ట్రాక్టర్ ద్వారా పూడ్చివేంచారు. ప్రమాదపు గుంతలు పూడ్చివేత ప నులు నిర్వహించిన కార్యదర్శి సంధ్య ని, గ్రామపంచాయతీ సిబ ్బం ది ఎలక్ట్రిషన్ దాసరి రవీందర్, డ్రైవర్ రాజ్ కుమార్ ను గ్రామస్తులు అభినందించారు.

## కార్మిక నేత గట్టయ్యను కలిసిన... సింగరేణి సిఎండి ఎన్.బలరాం

**ప్రజాపక్షం/గోదావరిఖని:**సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్( ఏఐటీయూసీ) పూర్వ అధ్యక్షులు వై.గట్టయ్యను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం బుధవారం రాత్రి గోదావరిఖని పవర్‌హౌజ్‌కాలనీలో ఉన్న అతడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. గట్టయ్య ఆరోగ్య పరిస్థితిని ఎండీ అడిగి తెలుసుకున్నారు. పలు కార్మిక అంశాలపై మాట్లాడారు. ఎండీతోపాటు రామగుండం రీజియన్‌కు చెందిన ముగ్గురు జనరల్ మేనేజర్లు, పలువురు అధికారులు ఉన్నారు.

## ఒజిటి తరగతులు ప్రారంభం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోని విద్యార్థులకు, ఓ జి టి (ఆన్ జాబ్ ట్రైనింగ్) తరగతులు ప్రారంభం అయ్యాయని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వప్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ స్వప్న మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రం తో పాటు మంథని ఆరోగ్య కేంద్రంలో ఈ తరగతులు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ తరగతిలో నెలరోజులపాటు జరుగుతాయన్నారు.

## ఉత్తమ మధ్యాహ్న ఏజెన్సీకి సన్మానం



**ప్రజాపక్షం/ఎడపల్లి:**మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు వంట వండటంపై అవగాహన కల్పించడం కొరకు నిజామాబాద్ బాల భవన్‌లో జిల్లా స్థాయిలో వంటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఎడపల్లి మండలానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎడపల్లి తెలుగు మీడియం పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వహకురాలు దేరడి లక్ష్మీ, జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతిని పొందారు. ఈ సందర్భంగా ఆమెను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ సాయిలు, ఉపాధ్యాయులు అభినందిస్త సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సాయిలు మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రతిరోజు మంచి రుచికరమైన, నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు.

## ఆల్ ఇండియా పోలీస్ మీట్‌కు ఎంపిక

**ప్రజాపక్షం/చొప్పదండి:** రాజస్థాన్‌లో జరిగే ఆల్ ఇండియా పోలీస్ వాలీబాల్ పోటీలకు సిరిసిల్ల హెడ్‌క్వార్టర్‌లో పనిచేస్తున్న చొప్పదండికి చెందిన హెడ్ కానిస్టేబుల్ యామ మల్లేశం ఎంపికయ్యాడు. హైదరాబాద్‌లో జరిగినఎంపికపోటీలలోప్రతిభకనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపా రు. ఆల్ ఇండియామీట్‌పోటీలకు ఎంపికైన యామ మల్లేశంను పలువురు అభినందించారు.

## మానవత్వం చాటుకున్న పిట్టల వెంకటేష్

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని 11 వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన పందిల్ల రాజయ్య అనారోగ్యంతో మరణించగా చొప్పదండి మత్స్య సహకార చైర్మన్ పిట్టల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయం అందించిన పిట్టల వెంకటేష్‌కు బాధిత కుటుంబ సభ్యులు దన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నూనె శేఖర్ తదితరులున్నా రు.

## ప్రధాన కార్యదర్శిగా నాగరాజు

**ప్రజాపక్షం/జమ్మికుంట:** హోరాహోరీగా జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన పర్లపల్లి నాగరాజు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి నేతగా ఎంతో మంది విద్యార్థుల సమస్యల పట్ల కొట్లాడి పరిష్కరింపజేసిన తనను నమ్మి యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో సైతం నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఎన్నికల్లో తన గెలుపు కోసం అహర్నిషలు కృషి చేసిన యువతకు కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. యువత సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తానన్నారు.

## ఘనంగా ప్రపంచ నేలల దినోత్సవం



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** ప్రపంచ నేలల దినోత్సవం సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ ఆధ్వర్యంలో గురువారం బద్దిపల్లి రైతు వేదికలో దత్తత గ్రామం నాగులమల్యాల , బద్దిపల్లి, కొండాపూర్ గ్రామ రైతులకు అవగాహన సదస్సు, భూసార కార్డుల పంపిణీ చేశారు. శాస్త్రవేత్త డా.పి.మధుకర్‌రావు ప్రపంచ నేలల దినోత్సవం యొక్క ప్రాముఖ్య, నేలను సంరక్షించుకునే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డా.ఎ.విజయభాస్కర్, శాస్త్రవేత్త డా.డి.శ్రావణి, కోరమాండల్ కంపెనీ రీజినల్ మార్కెటింగ్ మేనేజర్ పృథ్వి, కంపెనీ సిబ్బంది అనిల్ , ధర్మ, పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే హాస్టల్‌ను సందర్శించిన మాజీ మంత్రి

- హాస్టల్లోకి అనుమతించని పోలీసులు
- హాస్టల్ మెన్ గేట్ కు తాళాలు వేసిన సిబ్బంది



**ప్రజాపక్షం/ గొల్లపల్లి :** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతిబాపూలే హాస్టల్ ను గురువారం రోజున సందర్శించడానికి వెళ్లిన మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ను హాస్టల్లోకి పోలీసులు అనుమతించలేదు. మాజీ మంత్రి రాకను చూసి హాస్టల్ మెయిన్ గేట్ కు తాళాలు వేసిన సిబ్బంది. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను చూడగానే విద్యార్థులు గేట్ దగ్గరకు వచ్చారు. గేట్ బయట నుండి విద్యార్థుల బాగోగులు తెలుసుకోవడానికి వచ్చానని మాజీమంత్రి కొప్పుల అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ గతంలో మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ గురుకుల పాఠశాలల యొక్క రూపు రేఖలు మార్చి పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు అందించాలని లక్ష్యంతో గురుకుల పాఠశాల యొక్క రూపు రేఖలు మార్చి నాణ్యమైన విద్యను, ఆహారాన్ని వివిధ రకాల సౌకర్యాలు కల్పించి గురుకుల పాఠశాలకు వన్నె తెచ్చిన తీరు అమోఘం. అలాంటిది ఈరోజు పాఠశాలలో జరుగుతున్న తీరు వల్ల ఇప్పటికీ ఎంతోమంది పిల్లలు ఆహారం తిని హాస్పిటల్ లో చేరిన చాలా సందర్భాలు ఉన్నాయి. ఈ ప్రభుత్వం పిల్లలకు ఎలాంటి సౌకర్యాలు అందిస్తుందో చూడడానికి వస్తే గేట్ కి తాళం వేసి లోనికి రానివ్వకుండా చేయడం ప్రభుత్వం యొక్క తీరుకు నిదర్శనం. గురుకుల పాఠశాలలో సౌకర్యాలు సరిగా లేకున్నా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు సందర్శనకు వచ్చిన ఇక్కడ అన్ని బాగానే ఉన్నాయని మీ ద్వారా చెప్పించడం జరుగుతుందని విద్యార్థులకు తెలిపారు. పిల్లలతో గేటు బయట నుండి పిల్లల్ని వివరాలు అడిగి మీకు ఏమైనా సమస్యలు ఉంటే మాకు చెబితే జిల్లా కలెక్టర్ తో మాట్లాడతానని మాజీ మంత్రి ఈశ్వర్ అన్నారు. వారి వెంట మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యమా? ఎమర్జెన్సీ పాలనా?

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**ప్రజాపక్షం/గంగాధర:** మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావును అరెస్టు చేయడాన్ని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఖండించారు. బిఆర్ఎస్ నాయకులతో కలిసి గంగాధర మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై ఉల్టా కేసు బనాయించారని, ఉదయాన్నే పదుల సంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటి మీదకు వచ్చి అక్రమ అరెస్టు చేసే ప్రయత్నం చేశారని, ఈ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే బిఆర్ఎస్ నాయకులపై అన్యాయంగా ప్రవర్తించి అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారన్నారు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ రాక్షస పాలన కొనసాగిస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి పిట్ట బెదిరింపులు, అక్రమ కేసులకు భయపడే వాళ్లం కాదన్నారు. తెలంగాణ సమాజమే తగిన బుద్ధి చెబుతుందన్నారు. అన్యాయాలను నిలదీస్తూ ప్రశ్నించినందుకే హరీష్‌రావును అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయిస్తున్నారన్నారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా తాము ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నవీన్‌రావు, మాజీ సర్పంచులు మడ్లపెల్లి గంగాధర్, జోగు లక్ష్మిరాజం, నసీరొద్దీన్, వేముల దామోదర్, ఆదిమల్లు తదితరులున్నారు.

# జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పి

భక్తులకు ఎలాంటి భద్రతాపరమైన ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలి

భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పిఅశోక్ కుమార్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పిఅశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 6 తేదీ నుండి డిసెంబర్ 29వ తేదీ వరకు జరుగు జాతర సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.ఎస్పీ వెంట డిఎస్పి రఘు చందర్, ఎస్.ఐ చిర్రసతీష్ మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ ,ఈవో విక్రం ఫౌడర్ ట్రస్ట్ శాంతయ్య పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేస్తారా?

మున్సిపల్ చైర్మన్ టి. రాజేశ్వర్‌రావు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు మాజీ మంత్రి , ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ఖండించారు. గురువారం జమ్మికుంటలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రశ్నించే వారిపై అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ప్రజాస్వామిక పాలన ఎక్కడుందన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డిని అరెస్టు చేయడమే కాకుండా సంఘీభావం తెలపడానికి వచ్చిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావును అరెస్టు చేయడం అన్యాయమన్నారు. ఈ సమావేశంలో ప్యాక్స్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, గాజుల భాస్కర్, పాతకాల రమేష్, బిఆర్ఎస్ నాయకులు మద్ది సంపత్, భోగం వెంకటేష్, వార్డు అధ్యక్షులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి ఎమ్మెల్యే సత్కారం



**ప్రజాపక్షం/రామడుగు:** యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రామడుగు మండల అధ్యక్షులుగా భారీ మెజార్టీతో గెలుపొందిన అనుపురం పరశురాం గౌడ్ గెలుపొందారు. ఈ సందర్భంగా పరశురాం గౌడ్ గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే సత్యం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన పరశురాం గౌడ్‌కు అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం యువతను ఏకం చేసేందుకు అహర్నిషలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, మామిడి దిలీప్, జవ్వాజి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జన్నేపల్లిలో చోరీ... సుమారు 90వేల సొత్తు అపహరణ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** తాళం వేసి ఉన్న ఇంటి తాళాలు ధ్వంసం చేసి నగదును దోచుకెళ్లిన సంఘటన నవీపేట్ మండలంలోని చోటు చేసుకుంది. ఘటన స్థలాన్ని పోలీసులతో పాటు క్లూస్ టీం సిబ్బంది పరిశీలించి ఆధారాలు సేకరించారు. నవీపేట్ మండలంలోని జన్నేపల్లి గ్రామంలో గల రమణారెడ్డి అనే వ్యక్తి ఇంటి తాళాలు పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. మొక్కులు తీర్చుకునేందుకు తమ ఇంటికి తాళం వేసి తిరుపతి వెళ్లారు. తాళం వేసి ఉండటాన్ని గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం అర్ధరాత్రి మెయిన్ డోర్ పగులగొట్టి ఇంట్లో ఉన్న బీరువాలను ధ్వంసం చేసి ఇంట్లో ఉన్న 90వేల నగదును, ఒక ల్యాప్ ట్యాప్ ను దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు వెల్లడించారు. విషయం తెలుసుకున్న నవీపేట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన వారికి సన్మానం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ఇటీవల వెలువడిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎలక్షన్‌లో భాగంగా కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్‌ప్రెసిడెంట్‌గా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన కొడిమ్యాల దీపక్ రాజ్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా నల్లూరి సాగర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఇరువురికి కోరుట్ల నియోజకవర్గ టిపిసిసి డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు, మెట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్‌లు అభినందనలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కూన రాకేష్, మండల ఫిషర్ మెన్ అధ్యక్షులు మగ్గిడి నంద కిషోర్, తిమ్మాపూర్ మాజీ ఉప సర్పంచ్ నల్ల సునీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల శ్రీకాంత్, నల్లెంకు శ్రీకాంత్, రామాంజనేయులు పాల్గొన్నారు.

# ఆరుగ్యారంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

**ప్రజాపక్షం/వీణవంక:** కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు అనేక హామీలు ఇచ్చి అందులో 6 గ్యారంటీలు, 66 అబద్ధాలు చెప్పి మోసం చేసారంటూ మండల బిజెపి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ మోసాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించినట్లు మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘు, జిల్లా కార్యదర్శి నర్సింహా రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేష్, మండల ప్రధాన కార్యదర్శి సదానందం, రవీందర్, కొండల్ రెడ్డి, నాయకులు, రాజమల్లు, శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు శ్రీనివాస్, బాబు రావు, నవీన్, హరీష్, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సదానందం, అనిల్ ,ప్రశాంత్, మండల వెంకటేశ్వర్, శివ లున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



ప్రజాపక్షం/జైనూర్ :ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూరు మండలం శివనూర్, కొద్దుగూడ, బూసిమెట్ట క్యాంపులలో గల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, ఆహార పదార్థాల నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు ప్రతిరోజు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మౌలిక వసతుల కల్పన, పాఠశాల అభివృద్ధి కొరకు చేయవలసిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఎఇ ఇందల్ ఉన్నారు.

# నేటి నుంచి ఆల్ఫోర్స్‌లో శ్రీ శతచండీ మహాయాగం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:కరీంనగర్‌లోని కొత్తపల్లిలోగల అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు శ్రీ శతచండీ మహాయాగాన్ని ఘనంగా వేద మంత్రాల మధ్య గురువందనంతో ఈ క్రతువును ప్రారంభించడం జరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం బ్రహ్మశ్రీ డా.గర్రెపల్లి మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విశిష్ట అతిథిగా సద్గురు శ్రీ విశ్వయోగి శ్రీ విశ్వంజీ మహరాజ్ హాజరవుతున్నారని తెలిపారు. 6న ఉదయం 9 గంటలకు స్థాపిత దేవతారాధన, చండీ పారాయణాలు, ఉ.9.45 గంటలకు అల్ఫోర్స్ అన్ని విద్యాసంస్థల నూతన విద్యాసంవత్సర రిజిస్ట్రేషన్లు ప్రారంభం, సాయంత్రం 4 గంటలకు మహాలింగార్చన, క్రమార్చన ఉంటుందని పేర్కొన్నారు. 7వ తేదీన ఉదయం 9గంటలకు స్థాపిత దేవారాధన, చండీ పారాయణములు, సాయంత్రం 4 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాన మహోత్సవం ఉంటుందన్నారు. 8వ తేదీన ఉదయం 9 గంటలకు చండీ హోమం, మధ్యాహ్నం 12.15 గంటలకు విశిష్ట అతిథి కరకమలంతో మహాపూర్ణాహుతి నిర్వహించబడునని, అనంతరం వారి అనుగ్రహ బాషణం ఉంటుందని చెప్పారు. మూడు రోజుల పాటు ప్రతి రోజు ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు , సాయంత్రం 4 గంటల వరకు వైదిక కార్యక్రమాలుంటాయని పేర్కొన్నారు. ప్రతి రోజు అమ్మవారి తీర్థ ప్రసాదాలు వితరణ చేయబడునని చెప్పారు. భగవత్ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని చెప్పారు.

# ముక్కు మీద వేలు వేసుకుని నాలుగో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు..





ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :మధ్యాహ్న భోజన కార్మిక సమస్యలు పరిష్కరించాలని నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ముందు కార్మికులు ముక్కు మీద వేలు వేసుకొని రిలే నిరాహార దీక్షలు నాలుగు రోజుల నుండి చేస్తున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ మధ్యాహ్న భోజన( ఏఐటీయూసీ)యూనియన్ జిల్లా అధ్యక్షులు భూక్య రమేష్ మాట్లాడుతూ వంట కార్మికులకు జనవరి నుండి కోడిగుడ్ల బిల్లులు ఇంకా చెల్లించలేదని 2000 వేతనము జూన్ నుండి ఇవ్వాలని చెప్పేసి అదే రకంగా ప్రతి పాఠశాలలో వంట షెడ్లు వంట పాత్రలు లేక ఇబ్బందులకు గురవుతున్నారు.వంట పాత్రలకు బడ్జెట్ వచ్చి నెలలు గడుస్తున్న టెండరింగ్ అయింది.అంటూ అధికారులు చెబుతున్నారు తప్ప ఇప్పటివరకు ఒక్క పాఠశాలకు కూడా వంట పాత్రలు అందలేదు ఒక్కో విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం కోడి గుడ్డుకు ఐదు రూపాయలు చెల్లిస్తున్నది బహిరంగ మార్కెట్లో ఏడు రూపాయలకు కోడి గుడ్డు దొరుకుతున్నది నాణ్యమైన భోజనం పెట్టమంటున్నారు.మేము పెట్టడానికి సిద్ధంగా కానీ పురుగుల బియ్యం పంపించి.సకాలంలో కోడిగుడ్డు బిల్లు ఇవ్వకపోవడంతో వేతనాలు ఇవ్వకపోవడంతో మేము కొడిగుడ్లు పెట్టలేకపోవుచున్నాము.ఈ గ్యాస్ సిలిండర్ కోడిగుడ్లు ప్రభుత్వమే సరపర చేయాలి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన విధంగా నెలసరి వేతనం రూపాయలు 10000 ఇవ్వాలని వంట కార్మికులను పాఠశాలలో ఉపాధ్యాయులు మనుషులుగా చూడాలని తక్షణమే కార్మికులకు గుర్తింపు కార్డులు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.యూనిఫామ్ కూడా ఇవ్వాలి పాఠశాలలో 25 మంది విద్యార్థులకు ఒక వంట కార్మికురాలను నియమించాలి.ఇప్పటివరకు రాగి జావా బిల్లులు కోడిగుడ్ల బిల్లులు వేతనాలు రాకపోవడంతో పది నెలలు వేచి చేసి ఈరోజు ఆర్డీవో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షకు దిగడం జరిగింది.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పై డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం పరిష్కారం అయ్యేంతవరకు రిలే నిరాహార దీక్ష కంటిన్యూ చేస్తామని మీడియా ముఖంగా తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు,మొనవ్వ రజిత,భాగ్య చిట్యాల లక్ష్మి ,హంస మానస,ఉమా,ప్రమీల అన్ని మండల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

# బావిలో దూకి ఒకరి ఆత్మహత్య..

ప్రజాపక్షం/తలమడుగు :మండలంలోని సోనాపూర్ గ్రామానికి చెందిన బాబు రావు(35) కడుపునొప్పి బాధ భరించలేక వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యచేసుకున్నట్లు తలమడుగు ఎస్సై బి.అంజమ్మ తెలిపారు.మృతుడు గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతూ అట్టి బాధ భరించలేక బుధవారం ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు.భార్య క్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# నిరుపేదలకు అమృత కలశం పంపిణీ



ప్రజాపక్షం/రామగిరి : నిరుపేదలను ఆదుకోవడం ద్వారా సంతృప్తి కలుగుతుందని, ఆదిశగా ప్రతి నెలా మొదటి ఆదివారం శ్రీసత్యసాయి సేవాదళ్ మరియు లయన్స్ క్లబ్ కమాన్ పూర్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా శ్రీసత్యసాయి సేవాదళ్ ప్రతినిధి నూక రమేష్ లైన్స్ క్లబ్ కమాన్ పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం నిరుపేద కుటుంబాలకు 15 కుటుంబాలకు రూ.20వేలు విలువగల అమృత కలశం పేరుతో కమాన్పూర్ ఉమ్మడి మండలం తదితర ప్రాంతాల్లో శ్రీసత్యసాయి మరియు కమాన్ పూర్ లైన్స్ క్లబ్ సభ్యులుసేవ దళ్ ప్రతినిధులు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవాదళ్ ప్రతినిధి నూక రమేష్ సాన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... ప్రతిఒక్కరూ మానవ ధర్మాన్ని, మానవతా విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. మానవ సేవే మాధవ సేవ అని సత్యసాయి చెప్పిన సూక్తులను ప్రతిఒక్కరూ పాటించాలని కోరారు. ప్రతినెల మొదటి ఆదివారం సామాజిక సేవా కార్యక్రమాలు చేపతునట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కమాన్పూర్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ లయన్ పొన్నం నవీన్ కుమార్ బొజ్జ నరసింహ చారి లక్ష్మ ణ్ లక్ష్మ ణామూర్తి పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు కాంగ్రెస్ మోసం

## బిజెపి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

ప్రజాపక్షం/గంగాధర:కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు, 66 మోసాలపై చార్జిషీట్ విడుదల చేస్తూ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ గంగాధర మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో 420 మాటలతో అర్థం కాని 66 వాగ్దానాలతో 6 గ్యారంటీల పేరుతో తెలంగాణలోని అన్ని వర్గాలను మోసం చేస్తూ అధికారమే లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసి సంవత్సరం గడుస్తున్నా ఇచ్చిన హామీలను మరిచి గత సీఎం కెసిఆర్‌ను మించి రాక్షస పాలన సాగిస్తుండడం దురదృష్టకరమన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం అధోగతి పాలవుతుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అశోక్, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్‌రెడ్డి, యువమోర్చా జిల్లా కార్యదర్శి గుండారపు సంపత్‌కుమార్, ఉపాధ్యక్షులు బొమ్మకంటి రాజిరెడ్డి, పంజాల ప్రశాంత్, రేండ్ల శ్రీనివాస్, సుద్దాల రవీందర్‌రెడ్డి, పెంచాల రాములు, లచ్చయ్య, గాలిపెల్లి శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, దయ్యాల ప్రణయ్, కట్ల శ్రీనివాస్, దేశెట్టి రవి, శ్రీనివాస్, శ్రీకాంత్‌లున్నారు.

# ఐదు సర్కారీ కొలువులు సాధించిన యువకుడికి ఘన సన్మానం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సోరుపాక రాజశేఖర్‌రావును తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్‌లోని సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ఒక్క నౌకరి కొట్టడమే అసాధ్యమని, అలాంటిది ఐదు ఉద్యోగాలు సాధించడం అభినందనీయమన్నారు. జిల్లా అధ్యక్షుడు మీసాల మల్లిక్ మాట్లాడుతూ రాజశేఖర్‌రావు గురుకుల ఉద్యోగాలు రెండు, జూనియర్ లెక్చరర్ ఇన్ ఇంగ్లీస్, గ్రూప్ 4, ఆర్‌ఎంఎస్‌లలో మొత్తం ఐదు ఉద్యోగాలు సాధించడం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. యువత కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని రాజశేఖర్‌రావును చూస్తే తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రెవెల్లి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాలా నర్సింగ్, ఉపాధ్యక్షులు సురేష్, రంగన్న, ఐలన్న మొదలగు వారు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించడానికే 90 రోజుల ప్రణాళిక..

ప్రజాపక్షం/కడెం :మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కడెం పెద్దూరులో విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన పోషకుల సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల ఎన్.సుదర్శన్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఉత్తీర్ణత శాతం పెంచడమే లక్ష్యంగా ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఇంటర్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య ప్రత్యేక ప్రణాళికలను రూపొందించారని తెలిపారు.రానున్న 90 రోజుల్లో చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులలో మానసిక ఒత్తిడి ఆందోళన తగ్గించడానికి కళాశాలలో ఇద్దరు స్టూడెంట్ కౌన్సిలరను నియమిస్తున్నారని తెలిపారు.విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఈ పోషకుల సమావేశంలో సూచించారు.ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో అన్ని వసతులతో కూడిన తరగతులు ప్రయోగశాలలు అందుబాటులో ఉన్నాయని,విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గతంలో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన ఘనత కడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులదని వారిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించడానికి తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు.అనంతరం పోషకులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ప్రిన్సిపల్ సుదర్శన్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏజీఎంసి జి.రాజన్న స్టూడెంట్ కౌన్సిలర్లు ఎన్.ప్రసాద్,ఎమ్.సరిత పలువురు అధ్యాపకులు పోషకులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఏఈని బ్లాక్మెయిల్ చేసి డబ్బులు డిమాండ్

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ దేవస్థానంలో ఏఈ గా పనిచేసి రిటైర్డ్ అయిన ద్వారకా శేఖర్ దగ్గర, వేములవాడకు చెందిన మహిళ హోంగార్డుగా పనిచేస్తున్న వడ్ల అనూష తన భర్త ఆరోగ్యం బాగాలేదని అతని దగ్గర మూడు లక్షల యాభై వేల రూపాయలు అప్పుగా తీసుకున్నది. ఆరు నెలల్లో తిరిగి ఇస్తానని చెప్పి ఇవ్వకపోవడంతో డబ్బుల గురించి అడిగితే ఆమె అతన్ని పెళ్లి చేసుకున్నదని తప్పుడు పెళ్లి పత్రిక మరియు మార్ఫింగ్ చేసిన ఫొటోలతో అసత్య ప్రచారం చేస్తూ ఐదు లక్షల రూపాయలు డబ్బులు డిమాండ్ చేసింది. పరువు పోతుందని భయపడి రిటైర్డ్ ఏఈ ఐదు లక్షల రూపాయలు అనూషకు ఇచ్చాడు. కానీ మళ్ళీ ఆమె అలాగే బెదిరిస్తూ మళ్ళీ రెండు లక్షల రూపాయలు ఇవ్వమని బెదిరించింది. దీనితో ద్వారకా శేఖర్ వేములవాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి ఆమెను బుధవారం రిమాండ్ కు పంపినట్లు పట్టణ సిఐ వీరప్రసాద్ తెలిపారు.

## ఎమ్మెల్యేని కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**ప్రజాపక్షం/ఇల్లంతకుంట:** మనకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నికైన ఇల్లంతకుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రోజు సంతోష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికవడానికి కృషి చేసిన కాంగ్రెస్ నాయకులకు సంతోష్ కృతజ్ఞతలు తెలిపారు.

## దళిత బంధు ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/రామగిరి:** ఈ నెల 7న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండల కేంద్రంలో అయ్యప్ప ఆలయం ఆవరణలో నిర్వహించనున్న దళిత బంధు ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలని దళిత బంధు సాధన సమితి నాయకులు కోరారు. గురువారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు ధర్మ యుద్ధ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు లేదా అంబేద్కర్ అభయ హస్తం అమలు చేయాలన్నారు. ఎంపికైన దళిత బంధు లబ్ధిదారులకు నిధులు వెంటనే విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు. బీసీ బంధు ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని, నిధులు పెంచుతూ బీసీ బంధు అమలు చేయాలని కోరారు.

0దళిత బంధు ధర్మ యుద్ధ మహాసభ విజయవంతానికి విద్యావంతులు, మేధావులు, ఉద్యమకారులు, కుల సంఘాల నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు మద్దతు తెలిపి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి నాయకులు అంబటి కనకయ్య, దాసరి రామస్వామి, చిప్పకూర్తి సత్యనారాయణ, ఆవునూరి రాయాలింగు, కూనమల్ల రాయనర్సు, మట్ట నర్సయ్య, అగ్గిమల్ల నర్సయ్య, భూపెల్లి మల్లేష్, దాసరి రాంచంద్రం పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల ఆగడాలను ఆరికట్టేది ఎవరు..?



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** జిల్లాలో ఉపాధ్యాయ సంఘాల నేతలు జిల్లా విద్యాధికారి వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.గతంలో విద్యాధికారిగా పనిచేసిన రవీందర్ రెడ్డి విద్యార్థి,ఉపాధ్యాయ సంఘాలకు తలొగ్గి వాళ్ల ఏ కార్యక్రమాలు చేసినా చూసి చూడనట్లు వదిలేస్తూ విద్య వ్యవస్థని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయుల పనితీరుపై అనేక కథనాలు వచ్చిన సందర్భాలు లేకపోలేదు.బిట్ కాయిన్ బిజినెస్ లో ఉపాధ్యాయులు పెట్టుబడులు పెట్టి విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడమే కాకుండా,అరెస్టులు అయి విద్యా వ్యవస్థకు మాయని మచ్చ తెచ్చారని చెప్పాలి.ఓ ఉపాధ్యాయ సంఘ నాయకునిగా ఉంటూ యు బిట్ కాయిన్ బిజినెస్ లు చేస్తూ వ్యక్తిగతంగా ఆర్థికంగా లాభపడుతూ విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన ఆ ఉపాధ్యాయునికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది.ఇంత జరిగినా జిల్లా పాలనాధికారి కూడా చూచి చూన్నట్లు వదిలేయడమే దీనికి నిదర్శనం.చదువు చెప్పకపోయినా,పాఠశాలకు వెళ్లకపోయినా,హాజరు శాతం మాత్రం ఉండడం,జీతాలు తీసుకోవడం,పాఠశాలలో బోధించకపోవడం వంటి సందర్భాలు అనేకం అయినా వారిపై కన్నెత్తి చూడకుండా జిల్లా విద్యాధికారి నిర్లక్ష్యం చేయడం యు బిట్ కాయిన్ దందాలో విద్యాధికారి పాత్ర కూడా ఉందనే అనుమానాలు కూడా లేకపోలేదు.యు బిట్ కాయిన్స్ బిజినెస్ లో పెట్టుబడి పెట్టిన వారికి కూడా ఉత్తమ అవార్డులు ఇవ్వడం అంటే వారిని సపోర్ట్ చేసినట్లే కాదా..? గతంలో యూ బిట్ కాయిన్ బిజినెస్ లో పెట్టుబడి పెట్టిన ఉపాధ్యాయులు సంఘాల నాయకుల ద్వారా ఇప్పుడు విద్యాధికారికి వ్యతిరేకంగా వెళ్తున్నారని ప్రచారం కూడా లేకపోలేదు.విద్యాధికారిపై ఒత్తిడి చేసి,వారి చేతిలోకి తెచ్చుకునే విధంగా ఉపాధ్యాయ సంఘాలు ఈ రకమైన ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నాయని పలువురు విమర్శిస్తున్నారు.వ్యక్తిగత బిజినెస్ లకోసం రియల్ ఎస్టేట్ వ్యాపారాలు,అక్రమంగా యూ బిట్ కాయిన్ బిజినెస్ లు చేసి దోచుకునేందుకు ఉపాధ్యాయులు కూడా ఇలాంటి వృత్తిని ఎన్నుకోవడంతో ప్రభుత్వ పాఠశాలలు కూడా మనుగడ లేకుండా పోతున్నాయని విమర్శలున్నాయి.డి.ఈ.ఓ కు వ్యతిరేకంగా పి.ఆర్.టి.యు,టీఎస్ పిటిఏ,ఎస్టియు,టియుటిఎఫ్,ఎస్జిటి,టిటియు సంఘాల నాయకులతో జిల్లా విద్యాధికారి సమావేశం పెట్టి మూడుసార్లు వాయిదా వేయడం పట్ల,సమావేశానికి లేటుగా వచ్చాడని బహిష్కరించడం సంఘ నాయకులకు ఇది కరెక్టేనా..?అలా అనుకుంటే గతంలో విద్యాధికారి చేసిన పనితీరు మీరు సమర్థించినట్లేనా..? జిల్లా విద్యాధికారి జిల్లాలోని మారుమూల గ్రామాల్లోని పాఠశాలను సందర్శించి వచ్చేసరికి సమయం సరిపోకపోవచ్చు,లేక మండల కేంద్రాల్లో ఉన్న కస్తూర్బా,మోడల్ స్కూల్ లను తనిఖీలు నిర్వహిస్తే సమయం సరిపోకపోవచ్చు ఒక విద్యాధికారిని ప్రశ్నించడమే కాకుండా సమావేశాన్ని బహిష్కరించడం జిల్లా అధికారులని ఈ రకంగా బ్లాక్మెయిల్ చేస్తున్నట్లు కదా..? జిల్లాలో విద్యావ్యవస్థ మరుగున పడుతుంటే దానిని కొత్తగా వచ్చిన విద్యాధికారి సరిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.వారికి సహకరించాల్సిన ఉపాధ్యాయ సంఘాలే ఈ రకంగా బహిష్కరణకు వెళ్లడం పట్ల ప్రజలలో కూడా వ్యతిరేకత వ్యక్తం అవుతుందని చెప్పాలి.ప్రభుత్వ పాఠశాలల మనుగడ మరుగున పడడానికి కూడా ఉపాధ్యాయులే ప్రధాన పాత్ర అని చెప్పాలి.విద్యావ్యవస్థ మెరుగు పరచాలనుకుంటే జిల్లా విద్యాధికారి పట్ల నిర్లక్ష్యం వివరించడం.ఎంతవరకు సమంజసం.సహకరించాల్సిన ఉపాధ్యాయులే బహిష్కరణకు వెళ్లడం శ్రేయస్కరమేనా..జిల్లాలలో గతంలో 200 మంది ఉపాధ్యాయులు యు బిట్ కాయిన్స్,రియల్ ఎస్టేట్,బిజినెస్ చేసి విద్యా వ్యవస్థను మరుగునపరిచారని అనేక ప్రచారాలు జరిగాయి అరెస్టులు కూడా జరిగాయి.అయిగా గత విద్యాధికారి సరైన సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఉంచారని జిల్లా విద్యాధికారి పైనే అనేక విద్యార్థి సంఘాలు ప్రజా,సంఘాలు ఆందోళన చేసిన సందర్భాలు లేకపోలేదు.అయినా ఇప్పటికి కూడా ఆర్థిక నేరాలకు పాల్పడిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.మరి జిల్లాకు నూతనంగా వచ్చినా విద్యాధికారి గతంలో ఆర్థిక నేరలకు పాలపడిన ఉపాధ్యాయులపై చర్యలు చేపడతారా లేక ఉపాధ్యాయ సంఘాల ఒత్తిడికి తలగ్గుతారా ..చూడాలి..

## ఉత్తమ విద్యే లక్ష్యం

**ప్రజాపక్షం/బైంసా:** ఆర్జీయూకేటీకి బాసర ను విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రిటైర్డ్ ఐఏఎస్ సందర్శించారు.క్యాంపస్కు చేరుకున్న విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ.గోవర్ధన్ స్వాగతం పలికారు.తదనంతరం కాన్సరెన్స్ హాల్ నందు విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న కోర్సులు,భోజన శాల,వసతి గృహాలు నిర్వహణ విద్యార్థులకు అందిస్తున్న సేవలు,విద్యార్థుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలను వివరించారు.తదనంతరం విద్యార్థుల అభిప్రాయాలను చైర్మన్ ఆకులూరి మురళి తెలుసుకున్నారు.తర్వాత విశ్వవిద్యాలయ ప్రాంగణంలో వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ తో కలిసి కమిషన్ చైర్మన్ విద్యా కమిషన్ చైర్మన్ మురళి భోజన శాల,స్టూడెంట్ ఆక్టివిటీ సెంటర్లో ఆడిటోరియం,కబడ్డీ కోర్టు,టెన్నిస్,ఖోఖో క్రీడా సంబంధిత పరిసరాలను పరిశీలించారు.విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ ఆర్జీయూకేటీ బాసరను ఉత్తమ విద్య అందించే సంస్థగా ఉండేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.ఉత్తమ సంస్థగా ఎదిగేందుకు అవసరమైన చర్యలను చేపట్టేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగుపరచాలన్న లక్ష్యంతో పనిచేస్తామని,ప్రభుత్వపరంగా ప్రీ ప్రైమరీ నుండి ఉన్నత విద్య వరకు ప్రతిష్టాత్మకమైన పాలసీ తీసుకురాబోతున్నట్లు చెప్పారు.కార్యక్రమ అనంతరం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్,విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఐఐఎఫ్టి.మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ మురళీధర్శనఏవో రణధీర సాగి,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి కృషితోనే మంథనికి నిధుల వరద...

**ప్రజాపక్షం/మంథని:** రాష్ట్ర మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రత్యేక కృషితోనే మంథని ప్రాంత అభివృద్ధికి నిధులు వరదలా వచ్చాయని పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. గురువారం పీఏసీఎస్ సంఘ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో బాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన యువ వికాస్ సీఎం సభ సక్సెస్ కావడం పట్ల యువకులు, ప్రజలు, నాయకులు,కార్యకర్తలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు పిలుపుతోనే సభ సక్సెస్ అయిందని ఆయన అన్నారు. మంథని ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిన మంత్రి శ్రీధర్ బాబు అనేక అబివృద్ధి పనులకు నిధులు తీసుకువచ్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జిల్లా కేంద్రంలో శంఖుస్థాపనలు చేయించారని ఆయన కొనియాడారు. మంథని గోదావరినదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ.125 కోట్లు,శివకిరణ గార్డెన్ నుంచి గంగాపురి వరకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ.162కోట్లు, ఎగ్లాస్‌పూర్ నుంచి ఖమ్మంపల్లి వరకు రోడ్డు వెడల్పుకు రూ.11.90కోట్లు, మంథని ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్‌కు రూ.22.50కోట్లు, మంథని మండలం గుంజపడుగు పీహెచ్‌సీ నిర్మాణానికి రూ.24.5కోట్ల నిధులు మంజూరీతో పాటు సబ్‌స్టేషన్‌లు మంజూరీ చేయించడం హర్షణీయమన్నారు. మంథని అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబుకు మంథని ప్రజల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బైక్ ర్యాలీకి అనుమతి ఇవ్వకపోవడం తో బిజెపి శ్రేణుల రాస్తారోకో..

**ప్రజాపక్షం/బైంసా :** కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై బైంసా లో బిజెపి శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహిస్తామంటే ప్రభుత్వం,పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో గురువారం బిజెపి నాయకులు,కార్యకర్తలు పెద్ద మొత్తంలో రాస్తారోకో చేపట్టి రహదారిపై బైఠాయించారు.ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆందోళనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.ఎమ్మెల్యే ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.ప్రజాస్వామ్యంలో ఉన్నామా,లేదా ఇంకా నిజాం పాలన కొనిసాగుతున్నామా అనే ముఖ్యమంత్రి ని ప్రశ్నించారు.ఉదయం నుండి మండలాల వారీగా బిజెపి శ్రేణులు ర్యాలీ తీయడానికి ప్రయత్నిస్తే పోలీసులు ఫోన్ లు చేసి అడ్డుకోవడం సరికాదన్నారు.ఈ విషయమై అసెంబ్లీలో మాట్లాడతామన్నారు.అనంతరం ప్రొగ్రాం నియోజకవర్గ కన్వీనర్ రాజేష్ బాబు అధికారుల తీరుపై మండిపడ్డారు.రాస్తారోకోలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొనారు.

## గెలుపొందిన యూత్ కాంగ్రెస్ నాయకులకు సన్మానం

**ప్రజాపక్షం/గోదావరిఖని:** యూత్ కాంగ్రెస్ ఎన్నికలు ఇటీవల జరగగా గెలుపొందిన నాయకులను గోదావరిఖని క్యాంపు కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గురువారం సన్మానించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా బొంకూరి అవినాష్, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ముచ్చుకుర్తి రమేష్, నల్లాల జ్యోతి, ఆడప సాయికిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏరికి మహేష్, రామగుండం నియోజకవర్గం అధ్యక్షుడిగా ఎండి.నజీమోద్దీన్, ఉపాధ్యక్షుడిగా ఒల్లపు సాయికుమార్, కార్పొరేషన్ అధ్యక్షుడిగా కౌటం సతీష్, అంతర్గాం మండల అధ్యక్షుడిగా దొరిశెట్టి శ్యామ్‌సుందర్, పాలకుర్తి మండల అధ్యక్షుడిగా వాసుదేవరావులు ఎన్నికయ్యారు. వీరికి శాలువా కప్పి సన్మానించారు. అన్నిచోట్ల యూత్ కాంగ్రెస్ కమిటీలు వేసి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేయాలన్నారు.

## ఏఐయుటిసి పూర్వ నాయకునికి పరామర్శ

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) పూర్వ అధ్యక్షులు కామ్రేడ్ వై.గట్టయ్య ను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం నిన్న రాత్రి పది గంటలకు గట్టయ్య ఇంటికి వెళ్ళి పరామర్శించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎం.డి. గట్టయ్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మాట్లాడడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ కు చెందిన ముగ్గురు జనరల్ మేనేజర్ లతో పాటు ఇతర అధికారులు, ఏ ఐ టి యు సి నాయకులు పాల్గొన్నారు.

## ఆటో జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులుగా మట్ట నర్సయ్య

**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి జిల్లా ఆటో యూనియన్ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులుగా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మట్ట నర్సయ్యను నియమిస్తున్నట్లు ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా మట్ట నర్సయ్య మాట్లాడుతూ.. ఆటో ఓనర్ల, డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి తనవంతుగా శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మృతురాలి కుటుంబానికి కోరుకంటి పరామర్శ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లికి చెందిన కొంకటి రాజమ్మ ఇటీవలి మృతి చెందగా గురువారం రాత్రి రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పరామర్శించారు. మృతురాలి కుమారుడు కొంకటి లింగమూర్తిని పరామర్శించి ఓదార్చారు. చందర్ వెంట నారాయణదాస్ మారుతి, గాండ్ల వెంకన్న, పూదరి మల్లేష్, తదితరులు ఉన్నారు.